ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇది తీయని వెన్నెల రేయి

చిత్రం: ప్రేమలేఖలు (1977)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: సత్యం

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

నా ఊహల జాబిలి రేకలు.. కురిపించెను ప్రేమలేఖలు

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఆ..హాహాహా.. ఆహా.. ఆఆహా..

(సుజా..)

నడిరాతిరి వేళా నీ పిలుపు.. గిలిగింతలతో నను ఉసిగొలుపు

నడిరాతిరి వేళా నీ పిలుపు.. గిలిగింతలతో నను ఉసిగొలుపు

నునుచేతులతో నను పెనవేసి.. నా ఒడిలో వాలును నీ వలపు

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

చరణం 2:

నా మనసే కోవెల చేసితిని.. ఆగుడిలో నిన్నే నిలిపితిని

నా మనసే కోవెల చేసితిని.. ఆగుడిలో నిన్నే నిలిపితిని

నీ ఒంపులు తిరిగే అందాలు.. కనువిందులు చేసే శిల్పాలు

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

చరణం 3:

నీ పెదవులు చిలికే మధురిమలు.. అనురాగము పలికే సరిగమలు

నీ పెదవులు చిలికే మధురిమలు.. అనురాగము పలికే సరిగమలు

మన తనువులు పలికే రాగాలు.. కలకాలం నిలిచే కావ్యాలు

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

నా ఊహల జాబిలి రేకలు.. కురిపించెను ప్రేమలేఖలు.. ప్రే..మలేఖలు

ఇది తీయని వెన్నెల రేయి.. మది వెన్నెల కన్నా హాయి

ChimataMusic.com
Patha Patala Parnasala